# "నాకీ ప్రేమ అక్కర్లేదు"



## డాక్టర్ సి. ఆనందారామం

నవనీతం తన కుర్చీలో కూర్చొని కేసు వివరాలు రాసుకొంటోంది.

"నీపేరు?" అందివిసుగ్గా — జనరల్ వార్డులో జాయినయ్యే రోగుల మీద నర్సుల కేమాత్రం గౌరవం ఉండదు.

అదీగాక ఆరోజు నవనీతం అప్పటికేపది పురుళ్ళు పోసింది—

"సత్యవతి—" ఆయాసపడుతూ నడుం నొప్పికి, నడుంమీద చెయ్యి ఆనించుకొని సగం వంగి నిలబడి చెప్పింది. ఆమెను కూచోమని అనే వారెవరూ అక్కడలేరు—కూచోటానికి బెంచీలూ లేవు—నర్సుముందు ఒకకుర్చీఉంది. కాని, అక్కడ కూచోకూడదని రోగులకి తెలుసు—

"నీ మొగుడి పేరు?" నర్సులందరూ చదువుకొని ఈ ఆడరోగులతో ఆ భాషలోనే మాట్లాడతారు—

"కృష్ణమోహన్."

ఉలిక్కిపడింది నవనీతం. పదేళ్ళు గడిచిపోయినా, ఆపేరు ఎప్పుడు విన్నా ఉలికిపడుతూనే ఉంటుంది—గుండెలోపల సన్నని కోత ఉడికించే కసి....

వంచిన తల ఎత్తకుండా పళ్ళ మధ్య పెదవి బిగించి వదిలి....

"ఇంటిపేరు?" అంది—

"కస్తూరి....

అవును—అదేఇంటి పేరు.... విచిత్రమైన పేరు....తనకు మరపురానిఇంటి పేరు—"ఇంటి పేరు కస్తూరి వారూ, ఇంట్లోగబ్బిలాలకంపూ ...." అనేవాడతను. అక్షరాలా నిజంచేసే ఇంటి పేరు....

"ఉద్యోగం?" తల ఎత్తకుండానే రాస్తూ అడిగింది.

"శేఖర్ స్టీల్ ఇండస్ట్రీస్"లో అసిస్టెంట్ మేనేజర్....అప్పటి వరకూ వంచిన తల ఎత్తకుండా వ్రాస్తున్న నవనీతం ఒక్కసారిగా కుర్చీలో వెనక్కు వాలి తన ఎదురుగా ఉన్న ఆ స్త్రీని చూస్తూకూచుంది.... సత్యవతి ఇబ్బందిగా కదిలింది. ఒక కాలుమీద నుంచి మరో కాలుమీదకు ఒరిగింది. నర్సువంక సిగ్గుపడుతూ తప్పుచేసినదానిలా చూసింది—అక్కణ్ణుంచి తప్పించుకు పారిపోవాలని ఆరాటపడుతూ ఎటూ తప్పించుకోలేక, బోనులో బంధింపబడిన మూగ జంతువులా చూసింది.

అసిస్టెంట్ మేనేజర్ భార్యనని చెప్పుకుంటున్న ఆ స్త్రీ కూలి చేసుకొనే, క్రింది వర్గం స్త్రీలకంటే అధ్వాన్నంగాఉంది—పాదాలు నీరుపట్టి ఉబ్బిపోయి ఉన్నాయి. మధ్య తరగతి స్త్రీలెవరూ వంటికి అలా నీరు పడితే అశ్రద్ధచెయ్యరు. కాళ్ళూచేతులూ పూచిక పుల్లల్లా ఉన్నాయి. కళ్ళు గుంటలుపడ్డాయి. చెక్కిళ్లు పాలిపోయాయి—

చటుక్కున లేచి సత్యవతి చెయ్యిపట్టుకుని "కూచో!"అని తనముందున్న కుర్చీలో కూచోపెట్టింది. మెరుస్తున్న కళ్ళతోచేతులు జోడించి"నువ్వుచాలామంచిదానివినర్సమ్మా" అంది— "నేను మంచిదాన్నికాను—నా డ్యూటీ నేను చేస్తున్నాను" కటు స్వరంతో కసిరింది నవనీతం. ఏమీఅర్థంకాక గుటకమింగి ఊరుకుంది సత్యవతి—

"ఏయ్ ఆయా! ఈవిడని లేబర్ రూం దగ్గిరికి తీసికెళ్లి బయట బెంచీమీదకూచో పెట్టు—"అని అరిచింది నవనీతం—ఆయాపరుగెత్తుకొచ్చి కుర్చీలో కూచున్న సత్యవతిని కొంచెం ఆశ్చర్యంగాచూసి, చెయ్యిపట్టుకొని "రా?" అంది—సత్యవతి లేచి నవనీతంతో ఏదో చెప్పబోయింది—కానీ, తలవంచుకొని రాసుకొంటున్న ఆమెను చూసి, మాటరాలేక ఆయాతో నడిచింది—

సత్యవతి వెళ్ళిపోయాక నవనీతం తన ముందున్న రిజిస్టర్ విసురుగా ముందుకు నెట్టింది. మనసులో ఏదో అశాంతి—ఎన్నాళ్లుగానో—ఎన్నేళ్ళుగానో రగులుతున్న పగ.... ఎక్కడో పసిబిడ్డ ఏడుపు—దీనంగా.... రాతి గుండెనైనా కరిగించేలా – మానవత్వాన్ని ఎలుగెత్తి పిలుస్తున్నట్లుగా – రెండు చేతులతో చెవులు గట్టిగా మూసుకొంది. టేబిల్ మీదకు ముందుకు తల వాల్చింది.

"నర్సమ్మా! నర్సమ్మా!" ఆయా భుజాలు పట్టి కుదిపి నవనీతం కళ్ళలో తడి గమనించి తెల్లబోతూ చూసింది.

నవనీతం గౌన్ జేబులో ది రుమాలు తీసి కళ్ళు తుడుచుకుంది- "ఏమిటి!" అంది అదిలిస్తున్నట్లు.

"ఇప్పుడు తీసుకెళ్ళిన పేషెంట్ కాన్పు కష్టమవుతా ఉంది. మీరు బేగ రావాల...."

జనరల్ వార్డ్‌లోకి డాక్టర్లు ఎప్పుడూ రారు. తేలిక కాన్పయితే, ఆయాలే చూసుకొంటారు. కష్టమయితే నర్సులు వస్తారు. డాక్టర్ రావటం జరిగితే అది చాలా పెద విడ్డూరం.

"పద!"_అని లేబర్ రూంలోకి బయలు దేరింది.

సత్యవతి నరకయాతన ననుభవిస్తోంది. వళ్ళంతా విష పట్టిన ఆ శరీరంలో నొప్పులు పడే ఓపిక కూడా లేదు. ఒక్కొక్క సారి నొప్పి వచ్చినప్పుడల్లా బాధతో విలవిల లాడి పోతోంది. అంతలో నొప్పులు ఆగిపోతున్నాయి. త్వర త్వరగా రందుకోవటం లేదు. అలా జరిగితే ఆ అభాగ్యురాలు ఈ ప్రసవ వేదన ఒకరోజు కాదు, రెండు మూడు రోజులు అనుభవించవలసి వస్తుంది. ఆ యాతనలో ఆమె ప్రాణం పోయినా పోవచ్చును. నవనీతం వెంటనే సత్యవతికి త్వర త్వరగా పురుట నొప్పులు రావటానికి ఇంజక్షన్ చేసింది. భరింపరాని బాధతో మెలికలు తిరిగిపోతూ కూడా, గట్టిగా పైకి అరవకుండా పెదవులు పళ్ళ మధ్య బిగబట్టింది సత్యవతి_"పాపం! ఈమె ఈ బాధ అనుభవించటంలో ఎంత సహనమో!"_అనుకుంది నవనీతం. ఈ బాధలో సగం లేకపోయినా, అదే గదిలో ప్రసవ వేదన పడుతున్న మరో ఇద్దరు, ముగ్గురు, గట్టిగా అరుస్తున్నారు. ఆయాలు వాళ్ళని తిడుతున్నారు.

అయిదు సంవత్సరాల తన అనుభవాన్ని, తన చాకచక్యాన్ని అంతా వినియోగించి, బిడ్డని క్షేమంగా బయటకు తీయటానికీ, తల్లి ప్రాణం కాపాడటానికీ, అవస్థ పడుతోంది నవనీతం. ఎంతో నిగ్రహం గల సత్యవతి కంఠంలోంచి ఒక చావుకేక, బిడ్డ గొంతులోంచి సన్నని జీవనాదం_

ఆ నెత్తుటి గుడ్డును చేతుల్లో పట్టుకుని కొన్ని క్షణాలు అలా నిలబడి పోయింది నవనీతం. "నర్సమ్మా!" అంది ఆయా.


ప్రతి హృదయంలోను, ప్రతి సదనంలోను
సాహితీ జ్యోతులు వెలిగించు

# 1980 సం.రం డీలక్స్ ప్రచురణలు

**వాసిరెడ్డి సీతాదేవి**

| | |
|---|---|
| ఇదీ కథ | 12_00 |
| నింగి నుండి నేలకు | 11_00 |
| వైతరణి | 7_50 |
| అంచులు — అడవాళ్ళు | 6_00 |
| యదార్థ గాథలు | 6_00 |

**మల్లాది వెంకటకృష్ణమూర్తి**

| | |
|---|---|
| అక్షర శిల్పులు | 8_00 |
| సముద్రపు దొంగలు | 7_00 |
| దురదృష్టవంతులు | 7_00 |
| పారిపోయిన ఖైదీలు | 6_00 |

**నందుల సుశీలాదేవి**

| | |
|---|---|
| అమృత హస్తం | 9_00 |
| సరళ స్వరాలు | 8_00 |
| చిగురాకులు | 6_00 |

**పాటిబండ్ల విజయలక్ష్మి**

| | |
|---|---|
| రాగ తరంగిణి | 10_00 |

**మాలతీ చందూర్**

| | |
|---|---|
| గోప వనిత (మాతృక: థామస్ హార్డీ "టెస్") | 11_00 |
| మంకెన పువ్వు (మాతృక: నెథానియల్ హాథారన్ "స్కార్లెట్ లెటర్") | 11_00 |

**కావిలిపాటి విజయలక్ష్మి**

| | |
|---|---|
| పొద్దు మలుపు | 10_00 |
| పెంపుడు కొడుకు | 8_00 |
| అపశ్రుతులు | 9_00 |

**జంపాల నాగశిరోమణి**

| | |
|---|---|
| విద్యాధరి | 8_00 |

**రాచకొండ శ్రీదేవి**

| | |
|---|---|
| ప్రేమ మందిరం | 7_00 |

**జొన్నలగడ్డ అరుణ**

| | |
|---|---|
| వెలుగు తీరాలు | 8_00 |

## త్వరలో

**మాలతీ చందూర్**
రాగం – అనురాగం
ప్రణయ సౌరభం
జంట నగరాలు

**మోచర్ల జయశ్యామల**
నివేదన
ఆశా సౌధాలు

**మల్లాది వెంకట కృష్ణమూర్తి**
లూపికా రాణి
బలి కోరిన వజ్రాలు
నన్ను చంపవద్దు

**బొమ్మ హేమాదేవి**
తపస్విని



డీలక్స్ పబ్లికేషన్స్ ఏలూరు రోడ్, విజయవాడ-2

వెంటనే శిశువును ఆయా చేతులో పెట్టేసింది నవనీతం ఈ రకంగా ప్రవర్తించటం ఆయాకు కొత్త కాదు. ఎంతో చాకచక్యంగా పురుడు పోస్తుంది. బిడ్డ పుటాక మాత్రం నెత్తురు చేతులతో కన్ను తెరవని పసికందుని దిందుకొని, మతిలేని దానిలా, అలా నిలబడి పోతుంది.


ఆయా చేతుల్లో బిడ్డని పెట్టేసి, సత్యవతి నాడి చూసింది నవనీతం. నాడి చాలా బల హీనంగా కొట్టుకుంటోంది. అప్పటికి క్రిలు కోవటానికి ఇంజక్షన్ చేసి. ఆయతో వార్డ్‌లో పడుకోబెట్టమని చెప్పి లేబర్ రూంలోంచి బయటికి వచ్చేసింది.

సత్యవతి స్థితి చాలా ప్రమాదంగా ఉంది. డాక్టర్ వచ్చి చూస్తే బాగుండును. ఆవిడ రాదు. తన ప్రైవేట్ క్లినిక్‌లో కన్సల్టింగ్ ఫీజ్ ఇచ్చుకుని, తనతో పరీక్ష చేయించు కున్న రోగులను తప్ప మిగిలిన వారిని ఆమె ఆస్పత్రిలో చూడదు. అలాటివారంతా స్పెషల్ వార్డ్సులో ఉంటారు సాధారణంగా. గవర్నమెంట్ హాస్పిటల్ అయినా, వాళ్ళకి ప్రైవేట్ ఆస్పత్రిలో జరిగే సౌకర్యాలన్నీ జరుగుతాయి. ఒకరకంగా గవర్న మెంట్ ఆస్పత్రిలోని స్పెషల్ వార్డ్సు అన్నీ డాక్టరమ్మ ప్రైవేట్ క్లినిక్స్ క్రిందే లెక్క. ఈ డాక్టర్‌కే కాదు – సూపరింటెండెంట్ అయిన ఏ డాక్టర్‌కయినా, ఏ ఆస్పత్రిలో నయినా అంతే.

ఆరోజు నైట్‌డ్యూటీలో ఉన్న డాక్టర్ శకుంతల కాస్త దయగల మనిషి. నిద్ర లేపినందుకు చికాకు పడ్డా — యెమర్జన్సీ అంటే వచ్చి చూస్తుంది.

నవనీతం డాక్టర్ని నిద్ర లేపింది. డాక్టర్ విసుగుదల ప్రకటించక ముందే "యెమర్జన్సీ" అని చెప్పేసింది.

శకుంతల వచ్చి చూసింది. నిజంగానే రోగి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. అప్పటికి ఏదో ఇంజక్షన్ చేసి, ఏవో మందులు కాగితంమీద వ్రాసి "ఇవి తెప్పించుకోమను. ఆస్పత్రిలో లేవు –"





అనేసి వెళ్ళి పడుకుంది

నవనీతం చేతిలో మందుల కాగితం — బెడ్ నం. 10 మీద పట్టెమీద స్పృహలేని సత్యవతి — పక్కన ఉయ్యాలలో నిద్రపోతున్న పసిపాప....

సత్యవతికి ఎవరూ లేరా? ఎంత లేని వాళ్ళకయినా ఎవరో ఒకరు కూడా ఉంటారే!

వార్డు బాయ్‌ని పంపి మందులు తానే తెప్పించింది నవనీతం. ఆ మరునాటికి సత్యవతి కళ్ళు తెరిచింది.

"ఎలా ఉంది?" అని పలకరించి, తను మందులు తెప్పించిన బిల్ సత్యవతి చేతిలో పెట్టి "రాత్రి నువ్వు స్పృహలేని దశలో ఉంటే, మందులు నేనే తెప్పించాను. ఇదిగో బిల్. మీవాళ్ళు వచాక నా డబ్బు నాకిచ్చెయ్యి" అంది నవనీతం.

సత్యవతి వెంటనే ముఖం తిప్పుకుని "నన్నడగకుండా మీ డబ్బుతో మందులు ఎందుకు తెప్పించారమ్మా!" అంది.

విభ్రాంతిపోయింది నవనీతం. తన మాటలకు సత్యవతి కృతజ్ఞతతో ఉబ్బి తబ్బిబ్బై తనకు చేతులెత్తి నమస్కారం చేస్తుందనుకొంది. ఛీ! ఏం మనుష్యులో? ఈ లోకంలో డబ్బు తప్ప మరొకటి లేదేమో! నవనీతానికి అణుచుకోలేని కోపం వచ్చింది.

"గవర్నమెంట్ ఆస్పత్రుల్లో అన్ని మందులూ, అన్ని వేళలా దొరకవు. అప్పుడప్పుడు ప్రాణాపాయంలో ఉన్న రోగుల కోసం కొన్ని మందులు — అప్పటికి నా దగ్గిర డబ్బుంటే — నేనే తెప్పిస్తుంటాను. రోగులు మరీ గతిలేనివాళ్ళయితే నా డబ్బు తిరిగి అడగను. ఇలా జాలి పడటం నా రోగమే అనుకో! — కానీ, నీలాంటి ఉన్నవాళ్ళయినా నా డబ్బు నాకు తిరిగి ఇస్తారని ఆశ పడటంలో తప్పు లేదుగా! మీ ప్రాణాల కోసం అయితే, మీరెంతయినా ఖర్చు చేస్తుంటారు. నేను ఖర్చుపెట్టింది నా కియ్యటానికి మాత్రం చేతులు రావు. ఈ లోకంలో డబ్బు ముందు ఉచ్చనీచాలు ఎవరికీ లేవు. అందరికీ ముఖ్యమయింది ఒకటే డ....బ్బు...."


కోపంగా వెళ్ళిపోబోతున్న నవనీతం సత్యవతి తన గౌను పట్టి లాగడంతో వెనక్కి తిరిగి చిరాగ్గా ఆమె చేతుల్లోంచి తన గౌను విడిపించుకుని "ఇప్పుడు నా డ్యూటీ అయిపోయింది. నేను పోతున్నాను. మరో నర్సు వస్తుంది" అంది విసుగ్గా.

సత్యవతి ఆయాసపడుతూ మాట్లాడలేక ఆగమన్నట్లు సైగ చేసింది. నవనీతం ఆగిపోయింది. అప్పుడే ఉయ్యాల్లో బిడ్డ సన్నగా కేరుమని ఏడ్చింది. ఆ ఏడుపు వినగానే బిగుసుకుపోయింది నవనీతం. మనసులో ప్రేమ-కసి; జాలి-ద్వేషం — ఒకదానితో ఒకటి పోటీలు పడుతూ ఆమె అంతరంగం సముద్రంలా సుడులుతిరుగుతూ ఘోషించింది. నవనీతంలో పరస్పర విరుద్ధ భావాల సంఘర్షణ ఎంతఉన్నా, ఎప్పటికప్పుడు ఉదాత్త భావాలే జయిస్తుంటాయి. తన మంచితనం మీద తనకే ఎంత చికాగా వున్నా, ఆ మంచితనానికి లొంగిపోకుండా వుండలేని బలహీనత వుంది నవనీతంలో.

ఏడుస్తున్న బిడ్డను చేతుల్లోకి తీసుకుంది. ఆయాను పిలిచి గ్లూకోజు కలిపి త్రాగించమంది. సత్యవతి ఆయాసపడుతూ అంతా చూస్తోంది. నవనీతం బిడ్డను ఆయాకు అందియ్యగానే, ఆమెను తన దగ్గరకు రమ్మని సైగచేసి తన గుప్పెట్లోది ఆమె చేతిలో పెట్టింది కన్నీళ్ళతో.

నవనీతం గుప్పెట తెరిచి చూసుకొంది. నల్లదారంతో కట్టిన గోల్డు మెడల్ — డిగ్రీలెవెల్‌లో తప్ప అలాంటి గోల్డు మెడల్స్ ఇయ్యరు. మరోసారి విభ్రాంతిపోయింది నవనీతం. అతి బీదరాలులా కనిపించే ఈవ్యక్తి ఒక అసిస్టెంట్ మేనేజర్ భార్య కావడం మాత్రమే కాదు, గోల్డు మెడల్ పొందిన గ్రాడ్యుయేట్! తనే మూర్ఖురాలు. ఈమె ధోరణిలో ఒక సంస్కారం ఉంది. అంతటి నరకయాతన అనుభవిస్తూ కూడా మూలగటానికి సిగ్గుపడింది. బాధనంతా మౌనంగా భరించింది. ఇదంతా తను గుర్తించకపోయేదు. కానీ జనరల్ వార్డు అనేసరికి....

"నా దగ్గిర యేమీ లేదు. మంగళసూత్రాలు కూడా అమ్మేసుకున్నాను, ఇది — ఇదొక్కటే దాచుకున్నాను. ఇది దాచి ఏం లాభం అనిపించింది. ఇది తీసుకోండి. అవసరమైతే, మీకు రావలిసింది తీసుకుని మిగిలితే నాకు ఇవ్వండి. అలా మిమ్మల్ని అడగక్కర్లేదని అర్థమయింది లెండి."




సత్యవతి కళ్ళలోంచి నీళ్ళు కారిపోతున్నాయి. నవనీతం వాటివితుడిచి 'ఏడవకండి. బాలింతరాలు ఏడవ కూడదు–" అంది.

సత్యవతి మాట్లాడలేదు – ఆమె బరువుగా శ్వాసతీసుకునే విధానం చూస్తే నవనీతానికి భయంవేసింది – అడగ కూడదనుకున్న ప్రశ్న అడిగేసింది,

"మీవారు, మిమ్మల్నీ పాపనీ చూడటానికి రారా? అప్పుడు ఆయనదగ్గిర సెలవు తీసుకోండి–"

సత్యవతి తల అడ్డంగాతిప్పింది"రారు" అన్నట్లు.... నవనీతం వణుకుతున్న కంఠంతో "ఆయన మిమ్మల్ని వదిలేశారా?" అంది. సత్యవతి విచిత్రంగా విషాదంగా నవ్వింది. "వదిలేస్తే, నాకు ఈ బాధలన్నీ ఎందుకుంటాయి?" అంది ఉయ్యాలలో బిడ్డనిచూస్తూ. "ఇది అయిదోకాన్పు. మొదటి నలుగురూ పోయారు. వీడినైనా మీరు బ్రతికించాలి–" అంది–

నవనీతానికేమీఅర్థంకాలేదు.ఏదైనా అడగటానికీ సమయంకాదు–పైగా ఆ పరిస్థితుల్లో రోగినిఎక్కువమాట్లాడించకూడదు– అక్కడి మంచివచ్చేసింది–తనసీట్లోకూచున్నాక గోల్డ్ మెడల్ తన చేతుల్లోనేఉందని గుర్తించింది. ఆ పెద్ద గుండ్రని బంగారుబిళ్ళని చూస్తుంటే, దుఃఖాని కతీతమైన ఏదో భావం నవనీతం మనసును మెలిపెట్టింది. ఇలాంటిగోల్డ్ మెడల్ కోసం తను ఎంత కలవరించింది? ఈనాడు ఇది తన చేతుల్లో ఉంది. కానీ, తనది కాదు. ఈ గోల్డ్ మెడల్ పొందిన వ్యక్తి–పాపం,– మందులకోసం దీనినిఅమ్మాలనుకొంటూంది. ఆమె భర్త, కృష్ణమోహన్–అసిస్టెంట్ మేనేజర్. ఏమిటీ విధివిలాసం?

ఆమధ్యాహ్నం తన డ్యూటీకాకపోయినా తనకు విశ్రాంతి సమయమైనా నవనీతం సత్యవతి దగ్గర కొచ్చింది–దిళ్ళకానుకొనికూచుని, విపరీతంగా ఆయాసపడుతోంది సత్యవతి– బ్లీడింగ్ బాగాఅవుతూందని చెప్పింది ఆయా– నవనీతానికి భయంవేసింది,జాలివేసింది.తన చేతిలోని గోల్డ్ మెడల్ సత్యవతి పక్కమీద పెట్టి "ఇదిమీరే ఉంచుకోండి–" అంది

సత్యవతి దానిని చూస్తూ కూచుంది. తీసుకోలేదు. ఆయాసపడుతూనే నవనీతం వంక చూపి చిరునవ్వుతో "నర్స్–మీరు మంచి వారని నాకు తెలిసిపోయింది. ఇక మీ మంచి తనాన్ని ఉపయోగించుకోకుండా మిమ్మల్ని వదిలిపెట్టను. మీరు నాకొక సాయం చెయ్యాలి. ఈ బిడ్డని–మీరు బ్రతికించిన ఈ బిడ్డని.... పెంచుకొనే వాళ్ళెవరైనా ఉంటే ఇవ్వండి. ఈ గోల్డ్ మెడల్ నా జ్ఞాపకంగా నా బిడ్డ మెడలో వెయ్యండి. ఇది తీసి మీకు ఇస్తోంటే, నాకు ఎంత బాధ కల్గిందో తెలుసా? నా శరీరంలో....కాదు నా ఆత్మలో ఒక భాగం తీసి మీ చేతుల్లో పెడుతున్నట్టు అనిపించింది. దాన్ని అమ్మలేని మీ మంచి తనం ఎంత గొప్పది! నర్స్...."

సత్యవతి ఆయాసంతో మాటాడలేక పోతోంది. ఆమె బ్రతకదని నవనీతానికి అర్థమైపోతోంది. ఎవరైనా పెద్ద డాక్టర్లకి చూపించి, ఇన్‌టెన్సివ్ కేర్‌లో ఉంచితే ఏమైనా ప్రయోజనముంటుందేమో!కానీ....

నవనీతం సత్యవతి పక్కన మంచంలో కూర్చుండి పోయింది. అభిమానంగా ఆమె చెయ్యి తన చేతిలోకి తీసుకుంది.

"మీ వారు నిన్ను....ఈ పరిస్థితుల్లో.... చూడటానికి ఎందుకు రారు? ఇప్పటికైనా తగిన శ్రద్ధ తీసుకొంటే, నీ ఆరోగ్యం బాగు పడే అవకాశం ఉంది...."

"మా వారు రారు. ఆయన నిరాశతో కృంగిపోతూ త్రాగుడుతో తన ఆశాభంగాన్ని మర్చిపోవటానికి ప్రయత్నిస్తున్నారు–"

"ఏమిటీ?"

"నర్స్! నాకు బి.ఏ. చదువుతుండగా కడుపునొప్పి వచ్చేది. చదువుమీద వుండే శ్రద్ధవల్ల కడుపునొప్పినికూడా లెక్కచెయ్యకుండా చదివాను. గోల్డు మెడల్ సంపాదించుకొన్నాను, కానీ, నొప్పి తీవ్రమయిపోయింది. మేజర్ఆపరేషన్ అవసరమయింది. రెండు మూడు నెలలు ఆస్పత్రిలో ఉన్నాను. ఆ తరువాత నాలో యేదైనా తిని అరాయించుకునే శక్తి పూర్తిగా నశించింది. పళ్ళు, పాలూ, టానిక్కులూ—ఇవే నా ప్రధానమైన ఆహారం–సన్నగా పూచిక పుల్లలా తయారయిన నన్ను పెళ్ళి చేసుకోవటానికి ఎవరూ ఒప్పుకోలేదు–నాకు పెళ్ళివద్దనీచదువుకొంటాననీ. ఎంతనీరసంగాఉన్నా చదువుకోగలననీ. మావాళ్ళతో ఎంత ప్రాధేయపడినా ప్రయోజనంలేక పోయింది–గట్టిగా వాదించే అలవాటు మొదటినుంచీ లేదు. అలా పెంచారు మావాళ్ళు – యాభై వేలు కట్నంగా ఇచ్చి కృష్ణమోహన్‌గారికిచ్చి పెళ్ళిచేశారు–"

ఇదంతా సత్యవతి గబగబ చెప్పలేదు– ఆయాసపడూఆగుతూమూలుగుతూ చెప్పింది. అంత వరకూ చెప్పి ఆగిపోయింది–"తరువాత....?" అని అడగలేదు నవనీతం–ఆమె మనసులో ఏదో సన్నని కోత. సత్యవతి కొంత సరుకొని తిరిగి ప్రారంభించింది–

"పెళ్ళయ్యాక తెలిసింది. శ్రీవారు పెళ్ళికి ముందే ఎవరినో ప్రేమించారని – మొదటి రోజే ముఖంమీదే స్పష్టంగా నన్ను చీదరించుకొన్నారు. తను ప్రేమించిన అమ్మాయితో నన్ను పోల్చి ఎంత వికారినో వర్ణించారు, మనలో మన మాట – ఇదంతా పాపం, ఆయన తెలివిలో ఉండి చెప్పలేదు.

త్రాగిన మైకంలో చెప్పా స అన్నీ చెప్పి తన ప్రేయసి కోపం తె : బాధపడిపోతూ, అయోమయస్థితిలో ఉన్న మీద పడ్డాను....

సప్పటోయింది పర స్థితి. దగ్గు తెర వచ్చింది. ఊపిరాడకుండ దగ్గుతూ బాధతో మెలికలు తిరిగిపోయింది. డ్యూటీలో ఉన్న నర్సుతో చెప్పి స్థిమితపడటానికి ఇంజక్షన్ ఇప్పించింది నవనీతం. త్యవతి నిద్రలోకి జారుకొంది. బ్లీడింగ్ ాలా ఎక్కువగా ఉందని ఆయా చెప్పింది. ఆశ్చర్యం లేదు, ఆ సమయంలో ఇంత ద ంటే, బ్లీడింగ్ అధికం కాకతప్పదు.

ఏనాటికీ మారని వ్య స్థలోని సంకుచిత స్వార్థానికి బలి అయిపోన ఆ అబలను చూస్తూ విలవిలా వణికి ది నవనీతం.

సత్యవతి మాటలను ట్టి పుట్టింటివాళ్ళు ఉన్నవాళ్ళని తెలుస్తోంది మరి తలిదండ్రు లెందు దుకోలేదు?

ఆ రాత్రి తన డ్యూటీలో నవనీతం రౌండ్స్‌కి వచ్చి న ప్పుడు సత్యవతి "నర్స్–"అని ఏదో చెప్ప బోయింది.

"ఇప్పుడు రాను నేను రౌండ్స్‌కి వెళ్ళాలి ఆ తరువాత వస్తాను" అ మరో పేషంట్ దగ్గరకు వెళ్ళిపోయింది నవనీతం. నవనీతం రౌండ్స్ ముగించుకొని వచ్చే సరికి ఇంజక్షన్ ప్రభావంవల్ల కాబోలు, సత్యవతి నిద్రలో ఉంది ఒక దగ్గుతెరలో త్యవతి లేచింది. నవనీతాన్ని చూసి దగ్గు నే నవ్వింది. నవనీతం ఇచ్చిన మాత్రలే కుని మంచినీళ్ళు తాగాక దగ్గు తగ్గింది.

"నర్స్ మీరు నాకో ం ఏ లోకాలలో మంచో దిగి వచ్చిన దేవ తలా ఉన్నారు–" అంది.

"ఇది నా డ్యూటీ అ సరేకాని ఈ అవస్థలో మీపుట్టింటికి వెళ్ళిపో పోయావా? వాళ్ళు ఆదుకొనేవారు కదా?"

"అదీఅయింది. కట్న కోసం నన్ను చేసుకున్న అత్తగారు నేను ఇంట్లోపనిపాటలు చెయ్యలేనని చీదరించు ేవే వారు_ఆ చీదరింపులు సహించలేక అ ాగే శక్తికి మించి పని చేసేదానిని–పుట్టింట్లో ఉన్నట్లు ఏళ్ళు, పాలు టానిక్కూలు లేక ఆరోగ్యం పాడయింది. ఈస్థితిలో కడు: –అమ్మవచ్చిచూసి ఏడ్చి,పురుటిపంకతోనన్ను తీసుకుపోయింది. పురుటో మళ్ళీ జబ్బు మావారు దయతో చూడటానికి రావటం–ఫలితంగా పూర్తిగా కోలుకోకుండానే మళ్ళీ కడుపు–.

అమ్మా, నాన్నా ఉండగానే,అన్నయ్యలూ తమ్ముళ్ళూ నామూలంగా అవుతున్న ఖర్చుకి సణిగేవారు–"ఒక్కగా నొక్క ఆడపిల్ల అని పొలం అంతా అమ్మి కట్నంగా ఇచ్చింది కాక, ఇంకా ఈ రోగాలూ, మందులూ, ఇవన్నీ మనం ఎందుకు చూడాలి? భర్త చూసుకోలేడా?" అనేవారు. అమ్మా నాన్నా ఉన్నంతవరకూ ఎలాగో జరిగింది. వాళ్ళు పోయారు. ఇక నాకు ఆ ఆధా మూ పోయింది. అమ్మా, నాన్నా ఉండగా ెండు పురుళ్ళూ – వాళ్ళు పోయాక మరో ెండు పురుళ్ళూ – మొదట్లో అనారోగ్యంగా ఉన్నా అమ్మ శ్రద్ధ తీసుకోవటం వల్ల ాగో కోలుకున్నాను. చివరి రెండు పురుళ్ళు అత్త గారింట్లో కావడం వల్ల ఆలనా, లనా, లేకుండా పోయింది. పచ్చి బాలింతరాలి నయినా బట్టలు నేను ఉతుక్కోవలసి ేది. మనసుకి శాంతి లేకుండా, చీద ,



## విస్మృతి

**లూసన్**

ప్రవాసంలో- భార్యా పిల్లలతో
తెల్లబడుతున్న జుట్టుతో
వసంతాన్ని ఈ శాశ్వత రాత్రిలో
గడపటం
ఒక అలవాటు.
కలల్లో నా తల్లి కన్నీళ్ళు చూస్తాను
రాజులుగా,
యుద్ధరంగంమీద మారుతున్న
నృత్యాలూ
దొరల జండాలూ చూస్తాను.
దుఃఖంతో గమనిస్తున్నా
స్నేహితులంతా దయ్యాలవటం
కోపంతో ఎదురు చూస్తున్నా
బాయెనెట్ల పొదల్లో జానపదసంగీతం
కోసం
అప్పుడు కళ్ళు దించి రాయటానికి
చూస్తే
ఏమీ కనపడలా
పండువెన్నెల్లో నల్లని నా దుస్తులు తప్ప.

(స్వేచ్ఛానువాదం: కె. స్.)

నన్ను విదిలింపులూ-మా ఆయన ఎంత సంపాదిస్తాడో, ఏం చేస్తాడో, నాకేం తెలియదు. పగటి వేళ అతడు నన్ను చీదరించుకొంటూ నాతో మాట్లాడడు. రాత్రి వేళ నేను ఏం మాట్లాడినా అర్థం చేసుకొనే స్థితిలో ఉండడు. ఇలా శిథిలమయ్యాను. ఇప్పుడయినా పొరుగింటావిడ సాయంతో ఆస్పత్రిలో చేరాను."

కష్టంగా ఆగి ఆగి మాట్లాడుతున్న సత్యవతి మళ్ళీ దగ్గుతెర వచ్చి ఆగిపోయింది. నవనీతానికి నర్సుగా తన విధి గుర్తుకు వచ్చి "మాట్లాడకండి. ఈ స్థితిలో మాట్లాడ కూడదు" అంది.

"కానీ, నాకు మాట్లాడాలని ఉంది నర్స్- నాకు నేను ఇంకా సజీవంగా ఉన్నానని గుర్తు చేసుకోవాలని ఉంది. నా బిడ్డ...."

"బిడ్డ గురించి నువ్వు దిగులు పడకు. ఆ బాధ్యత నేను తీసుకొంటాను."

పాలిపోయి ఉన్న సత్యవతి ముఖం ఒక్కసారి వికసించింది.

"చాలా రోజుల తర్వాత ఒక చల్లని మాట విన్నాను. కొన్నేళ్ళ తర్వాత-మనసుకి కాస్త శాంతిగా ఉంది."

"మీరు ఏమీ అనుకోకపోతే మీ భర్తకి మీ మీద ప్రేమ లేదంటున్నారు. మరి, ఈ పురుళ్ళేమిటి?"

సత్యవతి హేళనగా నవ్వి "ప్రేమలకీ- పురుళ్ళకీ- ఏమైనా సంబంధం ఉందంటారా, నర్స్?" అంది.

నవనీతం తల దించుకొంది. అడగ కూడదు-అడగ కూడదు-అని నిగ్రహించు కొంటూన్న ప్రశ్న అడిగేసింది.

"మీ భర్త ప్రేమించిన స్త్రీ పేరు మీకు తెలుసా?"

'బాగా తెలుసు. ఆయన తాగిన మైకంలో ఆ పేరే కలవరించే వారు. ఆ పేరు విన్నప్పుడల్లా నామనసు దహించి పోయేది-నవనీతం'

నవనీతం వంచిన తల ఎత్తలేక పోయింది. కొంతసేపటికి తనను తాను నిగ్రహించుకొని "మీకు మీ భర్త మీద కోపం రావాలి, కాని, ఆవిడ మీద కోపం దేనికి?" అంది.

"అంత ప్రేమించిన ఆవిడ హాయిగా పెళ్ళి చేసుకోరాదూ! ఇలా నేను భార్య కావలసిన బాధ్యత తప్పేది కదా?"

నవనీతం నవ్వి "బాగుంది. ఈ బాధలన్నీ పడుతూ ఆయనకు పిల్లల్ని కనేబదులు, మీ కట్నం మీరు లాక్కుని హాయిగా బ్రతకలేక పోయారా?-అని నేను మిమ్మల్ని అడిగితే?" అంది.

"నేనా? నేను ఏం చెయ్యగలను? నిస్సహాయురాలిని."

"ఈ నాటికీ, ఆడవాళ్ళలో చాలా మంది ఏదో ఒక రకంగా నిస్సహాయులే అవుతున్నారు."

సత్యవతికి మళ్ళీ దగ్గుతెర వచ్చింది. నవనీతం ఆమెను మాట్లాడనీయకుండా నిద్రకు ఇంజక్షన్ ఇచ్చింది.

వారం రోజులు గడిచాయి. సత్యవతి పరిస్థితి రోజు రోజుకీ విషమిస్తోంది. ఆమెను చూడటానికి ఎవరూ రాలేదు. ఈ పరిస్థితి నవనీతం భరించలేక పోయింది.

కంపెనీకి ఫోన్ చేసి కృష్ణమోహన్ కావాలంది. కృష్ణమోహన్ లైన్లోకి వచ్చాడు.

"నేను ఆస్పత్రినుంచిమాట్లాడుతున్నాను. మీ భార్య పరిస్థితి ప్రమాదంగా ఉంది.... వెంనే రండి."

"అలాగే!" అని ఫోన్ పెట్టేసాడు. మాత్రం ఆదుర్దాచూపలేదు- "ఎలా ఉంది?" అని అడగలేదు-ఆరోజూ, ఆ మరునాడు, కూడా కృష్ణమోహన్ రాలేదు - సత్యవతి పరిస్థితి విషమిస్తోంది -నవనీతం మనసు రగిలి పోతోంది. మళ్ళీ కృష్ణమోహన్‌కి ఫోన్ చేసిం...

"నేను, నవనీతాన్ని మాట్లాడుతున్నాను."

"నవనీతం!"-కృష్ణమోహన్ కంఠంలో ఆనందం, ఆశ్చర్య-సంభ్రమం-"నవనీత..." అన్నాడు మళ్ళీ - నవనీతం గుండె వేగం కొట్టుకో నారంభించి- బదులు పలక లేక పోయింది.

"నవనీతం! ఎక్కడున్నావో చెప్పు- వెంటనే వచ్చేస్తాను" నవనీతం తనకు తాను అదుపులోకి తెచ్చుకుంది.

"నీభార్య ఇక్కడ ఆస్పత్రిలో చావు బ్రతుకుల మధ్య ఉంది వెంటనే రా."

అటువైపునుంచి నిశ్శబ్దం-

"వింటున్నావా? వెంటనే రా."

"వస్తాను-" కొంత నీరసంగా పలికిం... కంఠం-ఫోన్ పెట్టేసి. సత్యవతి దగ్గరకు వచ్చి కూచుంది, బాధతో విలవిలలాడి పోతోంది సత్యవతి-

కృష్ణమోహన్ వచ్చాడు-నవనీతం మంచం మీద నుంచి లేచి నిలబడింది- కృష్ణమోహన్ సత్యవతిని చూడకుండా, ఆమె పరిస్థితి విచారించకుండా "నవనీతం —" అని ఆమె దగ్గరకు రాబోయాడు-నవనీతం ఒక అడుగు వెనక్కు వేసి. ఉరిమి చూసింది. కృష్ణమోహన్ కంఠం విని మూసుకు పోతున్న కళ్ళను తెరిచింది సత్యవతి. క్షణంలో ఆమెకు విషయం అర్థమయి పోయింది నవనీతం చెయ్యి పట్టుకొని "మిమ్మల్ని .... కాదని.... కట్నంకోసం.... నన్ను .... ఛీ!" అంది. అవే సత్యవతి మాట్లాడిన చివరి మాటలు- ఆమెకు తెలివి తప్పిపోతోంది కృష్ణమోహన్ వంగి ఆమె చెయ్యి పట్టుకోబోయాడు. చటుక్కున ఆ చెయ్యి వెనక్కు తీసుకుంది. జీవించి ఉన్నంత కాలమూ యాంత్రికంగా అతని పాశవిక కామానికి తనను తాను బలి చేసుకున్న ఆ అబల చివరి క్షణం మాత్రం తీవ్రంగా ప్రతిఘటించింది. ఆ ప్రతిఘటనలోనే ఆమె ప్రాణాలు పోయాయి, నవనీతం వెక్కి వెక్కి ఏడు

స్తుంటే, కృష్ణమోహన్ తెల్లబోయి చూస్తూ నిలబడిపోయాడు.

సత్యవతి పోయాక కొంతసేపటికి తర్వాత వచ్చాడు కృష్ణమోహన్ నవనీతం దగ్గరికి. అతడు బిడ్డ గురించి అడుగుతాడేమో, ఏం చెప్పాలా అని ఆలోచించసాగింది నవనీతం. కానీ, కృష్ణమోహన్ అసలు బిడ్డ విషయం ప్రస్తావించలేదు "ఉన్నాడా? పోయాడా?" అని కూడా అడగలేదు.

"నవనీతం! అప్పటి పరిస్థితుల్లో నిన్ను కాదనవలసి వచ్చింది. ఇప్పుడు నేను ఉద్యోగస్తున్ని - స్వతంత్రుణ్ణి - ఇప్పటికైనా మనం పెళ్ళి చేసుకుందాం! ఆనాటి నుంచి ఈనాటి వరకూ ఒక్క క్షణం కూడా నిన్ను నేను మరిచిపోలేదు-"

ఈ మాటల కోసం ఒకప్పుడు ఎంతో ఆరాటంగా ఎదురు చూసింది- ఆ రోజుల్లో ఈ మాటలు వినగలిగి ఉంటే, ఆనందంతో పరవశించిపోయి ఉండేది. కానీ, అవే మాటలు ఈనాడు ఎంతో జుగుప్సను కలిగిస్తున్నాయి. ఒకనాడు తాను ప్రాణప్రదంగా ప్రేమించిన ఆ వ్యక్తి మీదైన క్రోధంతో మనసు రగిలి పోతోంది.

ఒకనాడు ఇతడిని నమ్మింది. తన సర్వస్వం అర్పించింది. నిర్లక్ష్యంగా, నిర్దాక్షిణ్యంగా అడ్రసు కూడా ఇవ్వకుండా తన జీవితంలోంచే వెళ్ళిపోయాడు. తన బిడ్డను- తన కన్నబిడ్డను - తలిదండ్రులు యెవరికో అప్పగించేసారు. "నా బిడ్డను నేనే పెంచుకుంటాన"ని యెంత ఏడ్చినా ప్రయోజనం లేకపోయింది. అతికష్టంమీద నర్సుకోర్సులో సీట్ సంపాదించుకొని నర్సు కాగలిగింది. ఈ నాటికి తన ఎదురుగా నిలబడి ప్రేమ ప్రకటిస్తున్నాడు ఈ ప్రేమికుడు!

"నవనీతం! ఏమిటాలోచిస్తున్నావ్? ఆ నాడు నీకు చెప్పకుండా వెళ్ళిపోయానని కదూ! అదంతా వివరంగా చెప్తాను. కానీ, నా మాట నమ్ము. అప్పటికీ, ఇప్పటికీ నిన్నే ప్రేమిస్తున్నాను. నిన్ను తలుచుకొంటూనే బ్రతుకుతున్నాను నన్ను కాదనకు."

నవనీతం ఆ మాటలు విని భరించలేకపోయింది. కళ్ళలో నిప్పులు కురిపిస్తూ "ప్రేమ! ఛీ! ఆ మాట అనటానికి సిగ్గులేదూ? నన్ను కాదని — మరెవరినో చేసుకొని — ఆ అభాగ్యురాలికి నరకం చూపించి- అయిదుగురు బిడ్డల్ని కని - ఆ అమాయకురాలిని హత్యచేసి- ఇప్పుడు నన్ను ప్రేమించటానికి వచ్చావా? నువ్వు "ప్రేమ" అనగానే నేను పొంగిపోయి "హా! ప్రియా!" అని నీగుండెలమీద వాలిపోతాననుకున్నావా? ఫో! నాకీ ప్రేమ అక్కర్లేదు. ఈ రకమైన ప్రేమ లోకంలో ఏ ఆడదీ కోరుకోదు— వెళ్ళు. ఈ నాటికీ, ఈ సంఘంలో కట్నంతో సహా నీకు పిల్లనిచ్చేవారుంటారేమోలే! నీలా మరో పెళ్ళి చేసుకునే తెగింపు లేకపోయినా, నీ ప్రేమ అంగీకరించే అల్పత్వం మాత్రం లేదు. ఫో! నాకీ ప్రేమ అక్కర్లేదు. నాకీ ప్రేమ అక్కర్లేదు" అని అరిచింది. ఆ అరుపులకు మిగిలిన నర్సులూ, పేషెంట్సు కూడా అక్కడికి వచ్చారు. కృష్ణమోహన్ సిగ్గుపడి వెళ్ళిపోయాడు.

ఇంటికి వెళ్ళి ఆయా సంరక్షణలో ఉన్న సత్యవతి బిడ్డను గుండెలకు హత్తుకుంది నవనీతం. ఇప్పుడు పసిబిడ్డ యేడుపు వింటే ఆమె విసుగుకుపోవటంలేదు. ఆమె మనసులో ఏ రొదలూ లేవు సరికదా, ఆనందంతో చిందులు వేస్తుంది. నవనీతం చేతులలో ఉన్న బాబు చిన్నగా నవ్వాడు. అతడి గుండెలమీద సత్యవతి గోల్డు మెడల్ కొత్త కాంతులతో తళుక్కుమంది.

